- ఏడాదైనా మణిపూర్ చల్లారేనా?: ఆరెస్సెస్ చీఫ్
- కెనడాలో మరో భారతీయుడి దారుణ హత్య
- ఛత్తీస్‌గఢ్‌లో సత్నామీల నిరసన హింసాత్మకం
- తమిళిసై, అన్నామలై మధ్య ముదిరిన విభేదాలు
- 13 అసెంబ్లీ సీట్లకు వచ్చేనెలలో ఉప ఎన్నిక

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


మంగళవారం TUESDAY 11.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 348 ‖ వెల (Price) రూ.6.50


పంచమి

మంగళవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి సాయంత్రం 5-27 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 11-39 వరకు. వర్జ్యం: పగలు 11-32 నుంచి పగలు 1-16 వరకు. రాహుకాలం: పగలు 3-32 నుంచి సాయంత్రం 5-11 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-10 నుంచి రాత్రి 11-54 వరకు. అమృతకాలం: రాత్రి 9-54 నుంచి రాత్రి 11-38 వరకు.



PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# హామీలకు పైసలెట్ల?

## బడ్జెట్ కసరత్తు ప్రారంభించిన రాష్ట్ర సర్కార్.. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలపై దృష్టి

- శాఖల వారీగా ఈ సారి భారీగా పెరగనున్న బడ్జెట్
- పెరిగే పద్దులపై రాష్ట్ర ఉన్నతాధికారుల మల్లగుల్లాలు
- సంక్షేమ బడ్జెట్‌కు అదనంగా పీఆర్సీ, పెన్షన్ పెంపు
- వ్యవసాయ శాఖకు కేటాయింపులపై తీవ్ర ఒత్తిడి
- బడ్జెట్‌పై రైతుభరోసా, 500 బోనస్ ప్రభావం
- రుణమాఫీకి నిధుల సర్దుబాటు సవాలే!




రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పరిమాణం రూ.2.75 లక్షల కోట్లు. అదే 2023-24లో రాష్ట్ర బడ్జెట్ రూ.2.77 లక్షల కోట్లు. కాగ్‌కు సమర్పించిన లెక్కల ప్రకారం రాష్ట్రానికి అన్ని రకాల మార్గాల్లో కలిపి రూ.2.17 లక్షల కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. అంటే.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పోల్చినా పూర్తి బడ్జెట్ కూడా కాస్త అటూ ఇటూగానే ఉంటుంది. ఈ లెక్కన బడ్జెట్ కన్నా పద్దులే 30-40% అధికంగా తేలుతున్నాయి. వీటిని ఎలా సర్దుబాటు చేయాలో అర్థం కాక ఆయా విభాగాధిపతులు తలలు పట్టుకుంటున్నారు.

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌పై కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే శాఖలవారీగా పద్దులను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క సైతం ఆయా విభాగాధిపతులతో పద్దుల లెక్కలపై సంప్రదింపులు జరుపుతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిపెట్టింది. హామీలను పరిగణనలోకి తీసుకొని పద్దులు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు తెలిసింది. దీంతో ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారు. సాధారణంగా బడ్జెట్ కేటాయింపులు ఏటా సగటున 8-15% వరకు పెరుగుతుంటాయి. ఒకవేళ ప్రభుత్వం ఏవైనా రెండుమూడు రంగాలను ప్రాధాన్య అంశాలుగా ఎంచుకుంటే, వాటికి మాత్రమే బడ్జెట్ కేటాయింపులు ఒక్కసారిగా పెంచాల్సి వస్తుంది. కానీ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లోనూ భారీగా హామీలు గుప్పించింది. వాటిని తీర్చాలంటే ప్రతి రంగంలోనూ కనీసం సగటున 40-50% మేర పద్దులు పెంచాల్సి వస్తున్నదని, దీంతో లెక్కలు అదుపు తప్పే ప్రమాదం ఉన్నదని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం › 2వ పేజీలో

**8-15%** ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో సాధారణ పెరుగుదల

**40-50%** కాంగ్రెస్ హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్య రంగాలకు పెంచాల్సిన కేటాయింపులు

| గతేడాది బడ్జెట్ | ఆదాయం | ఈసారి హామీలకు అదనంగా |
| --- | --- | --- |
| 2.77 లక్షల కోట్లు | 2.17 లక్షల కోట్లు | 30-40% |

మరి ఆదాయం?



### పెన్షన్.. టెన్షన్..

కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఆసరా పెన్షన్ల కంటే డబుల్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 2023-24 బడ్జెట్‌లో ఆసరా పెన్షన్లకు రూ.12 వేల కోట్లు కేటాయించారు. ఎన్నికల హామీని అమలు చేయాలంటే ఈ మొత్తం రూ.24 వేల కోట్లకు పెరుగుతుంది. దీంతోపాటు ఇంట్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ లెక్కన లబ్ధిదారుల సంఖ్య మరో 50-60% పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన రూ.30 వేల కోట్లకుపైగా పెన్షన్లకే ఖర్చు చేయాల్సి వస్తుందని అంటున్నారు.



సోమవారం రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పదోతరగతిలో 10జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి ప్రతిభా పురస్కారాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## విద్యపై ఖర్చులో ఎక్కువ భాగం టీచర్ల జీతాలకే

- త్వరలో విద్యాకమిషన్‌ను ఏర్పాటు చేస్తాం
- స్కూల్ సిలబస్ ఎప్పటికప్పుడు మారుస్తాం
- ప్రతిభా పురస్కారాల ప్రదానంలో సీఎం రేవంత్

**గురుకులాలతో కుటుంబ బంధం బలహీనం**

- ఇది సామాజిక సమస్యగా మారే ప్రమాదం
- సెమి రెసిడెన్షియల్ విధానం అమలు చేస్తాం
- సింగిల్ టీచర్ స్కూళ్లను మూసివేయం: సీఎం

› 3

## సర్కారు బడుల్లో సౌకర్యాలు కల్పించండి

- పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చండి
- హైస్కూల్ నుంచే ఐఐటీ, నీట్ కోచింగ్ ఇప్పించండి
- రేవంత్‌రెడ్డిని కోరిన వరంగల్ విద్యార్థిని భువనకృతి



ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించండి. దూరం నుంచి వచ్చే పిల్లలకు ఉచిత రవాణా అమలు చేయండి. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించండి. పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చండి.

- విద్యార్థిని భువనకృతి



**బర్ల కొట్టం కాదు.. బడే!**

రేపటి నుంచి కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుండగా.. బడులన్నీ ముస్తాబవుతున్నాయి. కానీ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గంగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల మాత్రం నిర్వహణ వైఫల్యంతో ఇలా తయారైంది. పాఠశాలలోని నాలుగు గదులకుగాను రెండింటిని మిషన్ భగీరథ కోసం వాడుతున్నారు. చెత్తాచెదారంతో దుర్భరంగా మారిన ఇక్కడే ఈ నెల 6న బడిబాట కూడా ప్రారంభమైంది.

## నెలాఖరులోగా కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు?

- పూర్తయిన క్షేత్రస్థాయి అధ్యయనం
- ప్రభుత్వ ఆదేశాలు రాగానే పెంపు



› 2

## మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

- నల్లా కనెక్షన్ సమాచారం, యజమాని వివరాల సేకరణ



› 2




**బీహార్ ఎన్నికల తర్వాత**

## కేంద్రంలో కొత్త సర్కార్

- మోదీ 3.0 కేవలం అదానీ, అంబానీల కోసమే
- కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూన్ 10: ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన ఎన్డీయే సర్కార్‌పై కాంగ్రెస్ నాయకుడు, ఎంపీ మాణిక్కం ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే కేంద్రంలో ప్రభుత్వం మారిపోతుందని, 'ఇండియా కూటమి' నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని ఆయన జోస్యం చెప్పారు. మరికొద్ది నెలల్లో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో కేంద్రంలో సర్కార్ మారిపోతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ › 8వ పేజీలో



# పాతవారికే ప్రధాన శాఖలు

## హోం, రక్షణ, ఆర్థిక, విదేశాంగ శాఖలకు గత ప్రభుత్వ మంత్రులే కొనసాగింపు

- కిషన్‌రెడ్డికి బొగ్గు, గనులు.. రామ్మోహన్‌కు విమానయానం
- బండి సంజయ్‌కి హోం మంత్రిత్వశాఖ సహాయ బాధ్యతలు
- క్యాబినెట్ భేటీ.. కిసాన్ సమ్మాన్‌పై మోదీ 3.0 తొలి సంతకం



ప్రధాని మోదీ అధ్యక్షతన సోమవారం జరిగిన కొత్త క్యాబినెట్ తొలి సమావేశం

న్యూఢిల్లీ/ హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): జూన్ 10: కేంద్ర మంత్రులకు సోమవారం శాఖలను కేటాయించారు. హోం, రక్షణ, ఆర్థిక, విదేశాంగ వంటి కీలక శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆయా శాఖలకు గత ప్రభుత్వంలో మంత్రులుగా చేసిన అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, జైశంకర్‌లనే కొత్త ప్రభుత్వంలోనూ ప్రధాని మోదీ కొనసాగించారు. ఈ నలుగురు మంత్రులే ప్రధాని నేతృత్వంలో ఉండే భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. నితిన్ గడ్కరీకి రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖను కొనసాగించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గతంలో చేసిన › 8వ పేజీలో

### మంత్రివర్గంపై అసంతృప్తి సెగలు

- సహాయ మంత్రిపై శివసేన పెదవి విరుపు
- క్యాబినెట్‌లో చోటు కల్పించకపోవడంపై అజిత్ పవార్ వర్గం కినుక

› 8

## కండువా కప్పుకుంటేనే కరెంట్ కనెక్షన్!

- కమీషన్లు ఇస్తేనే బోర్లకు అనుమతి
- బ్లాక్‌మెయిల్ చేస్తున్న కాంగ్రెస్ లీడర్లు
- పోడు రైతుల నుంచి 3 లక్షలు వసూలు
- సొంత పార్టీ నాయకుల ఆగడాలపై కాంగ్రెస్ మాజీ సర్పంచ్ ఆవేదన
- వాట్సాప్ గ్రూపుల్లో వైరలవుతున్న పోస్ట్

నల్లబెల్లి, జూన్ 10: కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఏజెన్సీ భూములకు కరెంట్ ఇస్తామని, కమీషన్లు ఇస్తేనే బోర్ కనెక్షన్‌ను అనుమతిస్తామని ఆ పార్టీ చోటా మోటా లీడర్లు బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఈ విధంగా వారు ఇప్పటికి రూ.2.80 లక్షల వరకు వసూలు చేసినట్టు తెలిసింది. ఆ లీడర్లు సొంత పార్టీ నేతలను కూడా వదలడం లేదు. ఇందుకు సంబంధించిన ఓ పోస్ట్ వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారింది. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండలంలోని ఆసరవెల్లిలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ గుండెబోయిన సాంబయ్య తెలిపిన › 2వ పేజీలో






## కొత్త మద్యం బ్రాండ్లకు తాత్కాలిక బ్రేక్!

- విమర్శల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన
- కంపెనీలకు అనుమతులు నిలిపివేయాలని నిర్ణయం?
- మద్యం సంస్థల ప్రతినిధులతో అధికారుల చర్చలు



హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఇటీవల కొత్తగా ఐదు మద్యం కంపెనీలకు ఇచ్చిన అనుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలిసింది. మద్యం ప్రియుల నుంచి వస్తున్న వ్యతిరేకత, కొత్త కంపెనీల నుంచి వచ్చే ఉత్పత్తుల నాణ్యత, ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెనుకకు తగ్గినట్టు › 12వ పేజీలో

## మహిళలపై బీజేపీ నేత లైంగిక వేధింపులు!

- అమిత్ మాలవీయ దారుణాలకు లెక్కేలేదు
- ఆరెస్సెస్ సభ్యుడు శంతను సిన్హా ఆరోపణ
- లీగల్ నోటీసు పంపిన బీజేపీ ఐటీసెల్ చీఫ్
- ఒత్తిళ్లకు లొంగే ప్రసక్తే లేదని సిన్హా స్పష్టీకరణ
- ఆరోపణలపై దర్యాప్తునకు కాంగ్రెస్ డిమాండ్



న్యూఢిల్లీ, జూన్ 10: బీజేపీ ఐటీ సెల్ అధిపతి అమిత్ మాలవీయ మహిళలపై లైంగిక వేధింపులతోపాటు అనేక నీచమైన కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరెస్సెస్ సభ్యుడు శంతను సిన్హా ఆరోపించారు. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలపై మాలవీయ లీగల్ టీం సోమవారం స్పందించింది. మాలవీయపై చేసిన › 7వ పేజీలో